
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
3
ఆదివారం 28 జనవరి 2024



టోకెన్ ఉంటే.. నో స్టాప్!

ఈ మధ్య కాలంలో వచ్చిన మాంచి మాస్ సినిమాలో ఓ సీన్ గుర్తుందా... సరుకు రవాణా చేసే కంటెయినర్‌ను ఆపడానికి అంతా భయపడి పోతుంటారు... దానిపై ఉన్న సీల్‌ను చూసి వణికిపోతారు. గుర్తొచ్చింది కదూ.. అదే తరహా ఉమ్మడి జిల్లాలో దందా సాగుతోంది. అధికార పార్టీ నేతలకు కప్పం కడితే చాలన్నట్లుగా గ్రానైట్ అక్రమ రవాణా సాగుతోంది. ఆ సినిమాలో సీల్ మాదిరిగానే ఇక్కడ టోకెన్ సిస్టం నడుస్తోంది. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరు. ఎవరైనా ఆపితే తామే చూసుకుంటామని గ్రానైట్ అక్రమ రవాణా ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికారైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితం గా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. ఇలా నాగార్జునసాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో రాత్రివేళ పెద్దఎత్తున గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తు న్నారు. ఇందుకు లారీకి రూ.35 వేలు వసూలు చేస్తున్నారు. అడిగే వారు ఉండరు.. అడ్డుకునే వారు ఉండరు.. వే బిల్లు అక్కరలేదు. అధికారం మాటున కొందరు వైసీపీ ముఖ్య నేతలు ఇలా బరితెగిస్తున్నారు. ప్రభుత్వ అదాయానికి కోట్లల్లో గండి కొడుతున్నారు.

- గుట్టుగా గ్రానైట్ అక్రమ రవాణా
- లారీకి రూ.35 వేలు అక్రమ వసూళ్లు
- అధికారం అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు
- సహకరిస్తున్న అధికార పార్టీ నేతలు
- ఓ నేతకు లారీకి రూ.10 వేలు, మరో నేతకు రూ.5 వేలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చీకటి వ్యాపారంపై కన్నెత్తి చూడని పన్నుల శాఖ
- సాగర్, నార్కెట్‌పల్లి రెండు రహదారుల్లో అక్రమ రవాణా

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎటువంటి పన్ను చెల్లించకుండానే గ్రానైట్ లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. దీనికి ఒక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోంది. పన్నుల శాఖ అధికారులు గ్రానైట్ అక్రమ రవాణా వైపు కన్నెత్తి చూసే సాహసం చేయరు. చిలకలూరిపేట, నరసరావుపేట, ప్రకాశం జిల్లా సంతమాగులూరు, చీమకుర్తి, బల్లికురవ మండలాల పరిధిలో గ్రానైట్ పరిశ్రమలు, క్వారీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల నుంచి రోజు పెద్దఎత్తున గ్రానైట్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు గ్రానైట్ ఎగుమతి చేస్తున్నారు. పల్నాడు జిల్లా గుండా రాష్ట్ర సరిహద్దులు దాటే గ్రానైట్‌కు మాత్రం వేబిల్లులు ఉండవు. వీరు పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ అక్రమ గ్రానైట్ దందా రాత్రి వేళల్లో యథేచ్ఛగానే సాగుతోంది. నరసరావుపేట, సంతమాగులూరు, చిలకలూరిపేట ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల నుంచి గ్రానైట్ లారీలు పిడుగురాళ్ళ దాచేపల్లి మీదుగా, చీమకుర్తి, బల్లికురవ ప్రాంతాల నుంచి వచ్చే లారీలు నాగార్జున సాగర్ రహదారి గుండా తెలంగాణాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను అక్రమార్కులు చేస్తున్నారు.



బల్లికురవ పోలీస్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డ గ్రానైట్ రాయి లారీలు

టోకెన్ ఉంటే ఓకే...

కోటప్పకొండ మీదుగా నరసరావుపేట బైపాస్ రోడ్డుకు రాత్రివేళ గ్రానైట్ లారీలు చేరుకుంటాయి. అక్కడ నుంచి లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటించే ముఠా రంగంలోకి దిగి డ్రైవర్లకు టోకెన్లు జారీ చేస్తారు. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరని ఎవరైనా ఆపితే తామే చూసుకుంటామని సదరు ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికారైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితంగా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తోంది. అధికార పార్టీ నేతలతో పాటు కొందరు అధికారులు అక్రమ రవాణాలో సూత్రధారులుగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. గ్రానైట్ లారీల నుంచి పన్ను వసూలు చేసే సాహసం పన్నుల అధికారులు చేసే పరిస్థితులు లేవు. అక్రమ రవాణాపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకుండా సదరు అధికారులు మిన్నకుంటున్నారన్న విమర్శలున్నాయి.


ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి..

ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ మార్కులు వారి జేబు లు నింపుకొంటున్నారు. అధికార ముఖ్య నేతలు కొందరికి గ్రానైట్ అక్రమ రవాణా కాసుల వర్షం కురిపిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.5 లక్షల విలువ కలిగిన గ్రానైట్ లోడు రవాణా చేయాలంటే వేబిల్లు తీసుకోవాలి. 28 శాతం పన్ను చెల్లించాలి. రూ.5లక్షలకు 28 శాతం చొప్పున రూ.1.40 లక్షలు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అక్రమార్కులు కోరిన విధంగా రూ.35 వేలు చెల్లిస్తే ఈ పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండ దు. నెలకు వందల సంఖ్యలో గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. నెలకు సుమారు ఐదు కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు తెలుస్తోంది. అక్రమార్కుల సంపాదన ఈ స్థాయిలో ఉంటే రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నట్టు సమాచారం. పన్నుల శాఖ అధికారి ఒకరు మాట్లా డుతూ గ్రానైట్ పన్ను అదాయం 90 శాతానికి పైగా తగ్గిందని చెప్పడం గమనార్హం. అధికార పార్టీకి చెందిన నలుగురు నేతలకు నెల నెలా మా మూళ్లు అందిస్తున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. ఒక నేతకు లారీకి రూ.10 వేలు, ఇతర నేతలకు లారీకి రూ.5 వేలు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది.

గ్రానైట్ దందాకు రైట్..రైట్

లైన్ మామూళ్ళు ముట్టితేనే.. లేదంటే కేసులే..

అద్దంకి, జనవరి27: అక్రమ గ్రానైట్ రవాణా సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. గ్రానైట్ రవాణా చేసే ముఠా నెలవారీ మామూళ్ళు చెల్లించుకుంటునే సరిహద్దు దాటేది. లేదంటే సంతమాగు లూరు అడ్డరోడ్డు వద్ద గ్రానైట్ లారీ ఆగి పోవాల్సిందే. బల్లికువర, సంతమాగులూరు మండలాల పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం 30 నుండి 40 వరకు గ్రానైట్ శ్లాబుల లారీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. అత్యధిక శాతం నామ్ రోడ్డు గుండా మహారాష్ట్రకు వెళ్తుంటాయి. శ్లాబుల రవాణాకు బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతం లో సుమారు 20 బృందాలు ఉన్నాయి. వారి కనుసన్నల్లోనే గ్రానైట్ శ్లాబుల ఎగుమతి జరుగుతుంది. సీనరేజ్ వసూ లుకు పాత గుంటూరు జిల్లా పరిధిలో ప్రైవేట్ ఏజెన్సీ టెండర్ దక్కించుకుంది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వసూలు చేస్తున్నారు. అక్కడ ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లించే రుసుముతో పాటు అదనంగా ముట్ట చెబుతుంటారు. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఇంకా ఎక్కడా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. ఇది సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని పోలీసులకు మరింత కలిసొచ్చింది. గ్రానైట్ రవాణా చేసే ఒక్కో బృందం నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల చొప్పున పోలీసుల కు ముట్టచెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నెలవారీ 5 నుంచి 6 లక్షల రూపాయల వరకు లైన్ మామూళ్ల రూపేణ పోలీస్‌లకు చేరుతుందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అక్రమ రవాణా అడ్డుకున్నట్లు చెప్పుకునేందుకు, ఉన్నతాధికారుల మెప్పు కోసం హడావుడి చేస్తుంటారన్న విమర్శలు వస్తున్నాయి. కానీ అన్ని లారీలను అడ్డుకోవాల్సి ఉండగా, ప్రత్యేకించి కొన్నింటిని మాత్రమే అడ్డుకొని కేసులు నమోదు చేయటం చూస్తే పోలీస్ అధికారులపై వస్తున్న విమర్శలకు మరింత బలం చేకూరుతుంది. వసూళ్లకు ఆయా స్టేషన్లలో ప్రత్యేకంగా కొంతమంది సిబ్బందిని కేటాయించి వారి ఆధ్వర్యంలో వసూళ్ల పర్వం సాగుతున్నట్లు తెలుస్తోంది.



అయినోళ్లపై వేటు కానోళ్లకు.. అందలం

- జెండా మోసిన నేతలపై వైసీపీ నిరంకుశత్వం

బాపట్ల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి జెండా మోశారు.. పార్టీని అధికారంలోకి తేవడం కోసం శ్రమించారు.. అయితే పార్టీ పవర్‌లోకి వచ్చాక వారి పరిస్థితి కూరలో కరివేపాకులా మారింది. ఆయా నియోజకవర్గాల్లో వలస నాయకులకే ప్రాధా న్యం.. వారికే అందలం. పైగా వారి అక్రమాలను ప్రశ్నించకూడదని.. అడ్డుకోకూడదని నేతల ఆదేశాలు. కాదంటే వారిపై వేటు. ఇదీ జిల్లావ్యాప్తంగా వైసీపీ ద్వితీయశ్రేణి నేతా గణంతో పాటు మద్దతు దారుల ప్రస్తుత పరిస్థితి. సత్తా ఉన్న నాయకులకే సీటు ఇవ్వాలని కొంతమంది నేతలు బహి రంగంగా తమ వాణి వినిపించడాన్ని అధిష్ఠానం సహిం చలేకపోతోంది. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి పై గళం విప్పినా జీర్ణించుకోలేకపోతోంది. ఈ పరిస్థితు ల్లో వారు వైసీపీ నుంచి బయటపడే పనిలో పడ్డారు. దీంతో పార్టీలో తొలి నుంచి కష్టపడిన వారికి సస్పెన్షన్లను వైసీపీ అధిష్ఠానం బహు మానంగా ఇస్తున్నది. పార్టీలో వలస నాయకులకు, పైరవీ కారులకు, దోపిడీదారులకు పదవులతో అందలం ఎక్కించడంపై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టప డిన తమ అభిప్రాయాలకు విలువి ఇవ్వకుండా డబ్బు కట్టలకు, పైరవీలకు లొంగి వలస నేతలను, దోపిడీ దారులను తమపై రుద్దడాన్ని జీర్ణించుకోలేక గళం విప్పు తుంటే, తమపై కొరడా ఝుళిపిస్తున్నారని వైసీపీ ద్వితీయ శ్రేణి నేతాగణం వాపోతోంది. ఈ విధంగా చర్యలు తీసుకుంటూ పోతే రాబోయే రోజుల్లో పార్టీలో వందల సంఖ్యలో నాయకులపై ఇదే రీతిలో సస్పెన్షన్లు విధించాల్సి వస్తుందని వారంటున్నారు. పార్టీలో పైరవీకారులు, డబ్బున్నవాళ్లకే అందలం అన్న చందాన పరిస్థితి ఉందని వాపోతున్నారు.

- అభిప్రాయం చెప్పినా.. విభేదించినా సస్పెన్షనే బహుమానం
- వలస నేతలకు.. అక్రమార్కులకు అధిష్ఠానం అందలం
- జిల్లాలో వైసీపీని వీడేందుకు భారీసంఖ్యలో నేతల సన్నాహాలు

వీరంతా మాజీ మంత్రి వర్గీయులే...

ఐదు నెలల క్రితం పర్చూరు నియోజకవర్గ పరిధిలో వేటుకు గురైన నేత, ప్రస్తుతం సంతమాగులూరు మండలంలో ఆగ్రహా నికి గురైనవారంతా ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని మాజీ మంత్రి అనుచరులే కావడం గమనార్హం. పర్చూరులో సదరు ఇన్‌చార్జి నియామకాన్ని గతేడాది ఫిబ్రవరి నుంచి మాజీ మంత్రి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. తాజాగా అద్దంకి ఎపిసోడ్ లో శాప్‌నెట్ ఛైర్మన్ చైతన్యకే ఆయన మద్దతు పలికారు. అటు పర్చూరు, ఇటు అద్దంకి నియోజకవర్గంలో మాజీ మంత్రి వర్గంగా ముద్ర పడిన వారిపైనే పార్టీ వేటు వేయడం మారు తున్న రాజకీయ సమీకరణాలకు అద్దం పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

సస్పెన్షన్లతో ఆగని అసమ్మతి..

పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ ఇన్‌చార్జి అక్రమాల పరంపరపై పార్టీ నాయకుడు భవనం శ్రీనివాసరెడ్డి గళం విప్పుతున్నారనే అక్కసుతో గతంలోనే సస్పెన్షన్ వేటు వేసింది. వేటు వేసే నాటికి ఆయన సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడుగా ఉండగా, సతీమణి ఇంకొల్లు వైసీపీ జడ్పీటీసీగా ఉన్నారు. ఆ వేటు ద్వితీయ శ్రేణి నేతలకు హెచ్చరికగా ఉంటుందని భావించిన పాలకపార్టీ అంచనాలు తారుమార య్యాయి. సస్పెన్షన్ నిర్ణయం తీసుకుని దాదాపు ఐదు నెలలు గడిచింది. ఈ వ్యవధిలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇన్‌చార్జి వ్యవహార శైలిపై అసమ్మతి గళాలు పెరిగాయి తప్పితే సద్దుమ ణగలేదు. ఇన్‌చార్జిని వ్యతిరేకించే వారందరిపై చర్యలు తీసుకుంటే పర్చూరులో పార్టీ ఖాళీనే అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. సంతమాగులూరు మండల పరిధిలో ఐదుగురు వైసీపీ నేతలపై తాజాగా అధిష్ఠానం వేటు వేసింది. వీరంతా గతంలో ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినవారే. ఇటీవల చేపట్టిన ఇన్‌చార్జిల మార్పు నిర్ణయంలో వారి అభీష్టానికి వ్యతి రేకంగా నిర్ణయం తీసుకోవడం మరింత కలచివేయడంతో అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్‌ను ఇటీవల కలిశారు. దీంతో ఇదే సాకుగా వారిపై వైసీపీ పెద్దలు కత్తిదూశారు. పర్చూరులో ఇన్‌చార్జి నియామకాన్ని విభేదిస్తున్నామని పార్టీ అయనకే వత్తాసు పలికి తమను అవమా నించిందని నేతలు మధనపడుతున్నారు. రాబోయే రోజుల్లో పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీలోకి భారీగా చేరికలు ఉండనున్నాయనే ప్రచారం జరుగు తోంది. ఇక అద్దంకి ఇన్‌చార్జిగా ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన నేతను తీసుకు వచ్చి తమపై రుద్దాలని చూడడం భావ్యం కాదని గతంలోనే చెప్పామని కానీ తమ మాటను పార్టీ పెద్దలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్చకులకు.. అన్యాయం

- ఈనాం జీవో సరే.. అమలేది?
- జాబితాలో కనపడని అర్చకుల పేర్లు
- కౌలుదారు గుర్తింపు దరఖాస్తుపై వెనుకంజ
- సమస్యపై గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకోని ప్రభుత్వం

వేమూరు, జనవరి 27: రాష్ట్ర ప్రభుత్వం ఈనాం భూములపై తీసుకున్న నిర్ణయం ఆ భూములను అనుభవిస్తున్న అర్చకులకు అన్యాయం జరుగుతోంది. ఈనాం భూముల జీవో ఊరట కలిగిస్తున్నప్పటికీ వాటి అమ లు విషయంలో మాత్రం సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అర్చకులు వాపోతున్నారు. జీవో అమలులో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ భూములకు సంబంధించి యజమానిగా దేవుడి పేరుతో ఖాతా నెంబరును కేటాయించారు. సంబంధిత ఖాతా నెంబర్‌లోకి అర్చకుల ఆధీనంలో ఉన్న ఈనాం భూములు కూడా చేరాయి. దీంతో గతంలో అనుభవదారుగా ఉన్న అర్చకుల పేర్లు తొలగి ఆ భూములు కూడా దేవుని ఖాతాలోకి వెళ్లాయి. గతంలో అనుభవదారుగా ఉన్న అర్చకులు తమ పేరున శిస్తు చెల్లించే వారు. అయితే ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో వారు శిస్తు చెల్లించడం ఆపేశారు. ఆన్‌లైన్ విధానంలో మార్పు చేసి తమ పేర్లను పాత పద్ధతిలో అనుభవదారుగా గుర్తించాలని అర్చకులు దేవదాయశాఖ సీసీఎల్‌తో పాటుగా ముఖ్యమంత్రి పేషీకి కూడా విన్నవించుకున్నారు. అయితే ఇంతవరకు దీనిపై ఎలాంటి స్పందన లేదు. వంశపారంపర్య హక్కు ఉన్న తమ పేర్లు అనుభవదారు కాలం నుంచి ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈనాం భూముల అర్చకులకు రైతు భరోసా ఇతర పథకాలు అందడంలేదు. అనుభవదారుడైన అర్చకుడ్ని సాగుదారు కింద దరఖాస్తు చేసుకుంటే కౌలు కార్డు మంజూరు చేసి పథకాలు వర్తింపజేస్తామని ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. అనుభవదారుడ్ని కౌలుదారుగా గుర్తిస్తే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని అర్చకులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలుదారు దరఖాస్తులు అందించేందుకు వారు వెనుకాడుతున్నారు. ఈనాం భూములు ప్రభుత్వానివి కావని దాతలు ఇచ్చిన వాటిపై ప్రభుత్వం కొత్త విధానాలతో ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదని అర్చకులు వాపోతున్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి అడంగళ్ 14వ కాలంలో అనుభవదారుగా తమ పేరును చేర్చి ప్రభుత్వ రాయితీలు కల్పించేట్లు చూడాలని కోరుతున్నారు.


CHADALAVADA BROTHERS
PRESENTS
GRAND RELEASE
FEB 2ND
TRAILER
OUT NOW
ధీర
SRI VENKATESWARA FILMS
RADHAMADHAVI FILMS
#DHEERAMOVIE
/STTVFILMS


FEB
2
2024
GRAND RELEASE
WORLDWIDE
అంబాజీపేట
మ్యారేజి బ్యాండు
DHEERAJ MOGILINENI
DUSHYANTH KATIKANENI


మీ జీతాలతో మా జీVతాలు మార్చండి
GLOBAL FILMS
FEBరవరి
2nd
టాకీస్ ల కలుద్దాం
బూట్ CUT
బాలరాజు
MD. PASHA
SREE KONETI


ఫిబ్రవరి
2న
విడుదల
TEENA SREE CREATIONS
MECHANIC
మెకానిక్
TROUBLE SHOOTER
PRODUCER M NAGA MUNEIAH (MUNNA)
CO - PRODUCERS NANDIPATI SRIDHAR REDDY KONDRASI UPENDER
STORY - SCREENPLAY - DIALOGUES - DIRECTION MUNI SAHEKARA
MUSIC VINOD YAJAMANYA LYRICS MUNI SAHEKARA D.O.P S.V.SIVARAM
EDITOR SHIVA SARVANI PRODUCTION EXECUTIVE BANDI SRINIVAS RAO
THRILLS DRAGAN PRAKASH CHOREOGRAPHER KAPIL MASTER, BALU MASTER DIGITAL
PROMOTIONS CHANDRA, VINEETH GOUD, MANOHAR CG CHERRY SANTHOSH
DI ARYAN MOULI PUBLICITY DESIGNS JK FRAMES P.R.O B. VEERABABU
DIRECTION DEPARTMENT THOTA SRIKANTH-TADI SATHYA-JAGAN-PURUSHOTTHAM-SUBHANI NAGA BABU


తొంబై రెండు సంవత్సరాల తెలుగు సినిమా
సంక్రాంతి రికార్డుల చరిత్ర తిరగరాసిన హనుమాన్
|| జై శ్రీరామ్ ||
3RD
WEEK
PRASANTH VARMA CINEMATIC UNIVERSE
హను-మాన్
PRODUCED BY K NIRANJAN REDDY
WRITTEN & DIRECTED BY PRASANTH VARMA
TELUGU HINDI MARATHI TAMIL KANNADA MALAYALAM ENGLISH SPANISH KOREAN CHINESE JAPANESE


PRE GAME EVENT
TOMORROW
FEBRUARY
2ND
RELEASE
WORLWIDE
GAME ON


VALENTINES WEEK RELEASE
MILLION DOLLAR STUDIOS
A SKN RELEASE
TRUE
LOVER
WRITER & DIRECTOR PRABHURAM VYAS
TEASER FROM TOMORROW

రా కదలిరా సభకు.. ముమ్మర ఏర్పాట్లు



వేదిక నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నరేంద్ర కుమార్ తదితరులు

చేబ్రోలు, జనవరి27: చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం జరగనున్న రా కదలిరా బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు సాగుతున్నాయి. సభను విజయవంతం చేసేందుకు టీడీపీ, జనసేన నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇప్పటికే పొన్నూరు పట్టణంలో తెలుగు యువత ఊరూరా ద్విచక్రవాహన ర్యాలీ ద్వారా సభకు రావాలన్ని ప్రచారం చేసింది. ఈ సభలో ఆహూతుల కోసం 20 ఎకరాల ప్రదేశాన్ని చదును చేసి సిద్ధం చేశారు. సభా వేదికపై 100 మంది ప్రముఖులు ఆసీనులయ్యేలా సభా వేదికను మూడున్నర ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి శనివారం భూమి పూజ చేశారు. వేదిక సమీపంలోనే 3 ఎకరాల భూమిని చంద్రబాబు హెలీప్యాడ్ కోసం సిద్ధం చేశారు. తెనాలి, గుంటూరు వంటి మార్గాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చే నాయకులు, కార్యకర్తల వాహనాల కోసం 35 ఎకరాల భూమిని పార్కింగ్ కోసం వివిధ ప్రాంతాల్లో రెడీ చేశారు. తెనాలి డీఎస్పీ జనార్ధన రావు శనివారం సభా వేదిక వద్దకు వచ్చి ఏర్పాట్ల గురించి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సభకు వచ్చే అభిమానుల కోసం ఆహారం, మంచి నీరు సిద్ధం చేస్తున్నారు. పోలీసు బందోబస్తే కాకుండా సభా నిర్వహణ సక్రమంగా జరిగేలా ప్రైవేటు సెక్యూర్టీ, తెలుగు యువతను పెద్ద ఎత్తున వలంటీర్లుగా నియమించారు. ఈ ఏర్పాట్లను పార్టీ పరిశీలకులు, ఎంఎల్‌సీ రాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

నేడు ఎంపీ జయదేవ్ వీడ్కోలు విందు

గుంటూరు, జనవరి 26: ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్న గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ ఆదివారం గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో వీడ్కోలు విందు ఇవ్వనున్నారు. ఈ మేరకు శనివారం ఉదయమే గుంటూరుకు విచ్చేసిన ఎంపీ జయదేవ్ తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి విందు ఏర్పాట్లు పరిశీలించారు. గుంటూరు ఎంపీగా పనిచేసిన ఈ పదేళ్ళ కాలంలో తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన టీడీపీ నేతలకు, శ్రేణులకు, అభిమానులకు వీడ్కోలు చెబుతూ ఆత్మీయ విందు ఇవ్వనున్నట్లు తెలిపారు. విందు సమావేశానికి టీడీపీ ముఖ్య నేతలు హాజరుకానున్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

● లోకేశ్ సమక్షంలో పార్టీలో చేరిన దుగ్గిరాల వైసీపీ నేతలు



లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న దుగ్గిరాల వైసీపీ నేతలు ఎడమ నుండి వరుసగా పాటిబండ్ల హరిప్రసాద్, కృష్ణప్రసాద్, యేళ్ళ జయలక్ష్మి, యడ్ల వెంకటరావు

మంగళగిరి, జనవరి 27: దుగ్గిరాల మండలంలో వైసీపీ దాదాపు ఖాళీ అయింది. దుగ్గిరాల మండలానికి చెందిన పలువురు కీలకనేతలు తమ అనుచరులతో కలిసి భారీస్థాయిలో టీడీపీలో చేరారు.ఉండవల్లి నివాసంలో శనివారం సాయంత్రం వీరంతా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకొన్నారు. వీరందరికీ లోకేశ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో దుగ్గిరాల మాజీ జడ్పీటీసీ సభ్యులు యడ్ల వెంకట్రావు, యేళ్ల జయలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, పెదపాలెం సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, దుగ్గిరాల సొసైటీ చైర్మన్ పాటిబండ్ల హరిప్రసాద్, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, కొరిటాల సురేష్, తుమ్మపూడికి చెందిన వైసీపీ ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్ తదితరులు వున్నారు. వీరితోపాటు పేరుకలపూడి, శృంగారపురం, కేఆర్ కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు, తుమ్మపూడి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు వారి అనుచరులతో కలిసి పసుపు కండువాలను కప్పుకొన్నారు. ఈ ముఖ్యనాయకులలో చిలువూరుకు చెందిన కాలవ శంకర్, కట్టా రాము, పాలపర్తి సాయి, ఎస్.దుర్గారావు, కురగంటి బుజ్జి, పెదపాలెం మాజీ సర్పంచ్ బుల్లా శిఖామణి, నెలకుదిటి పిచ్చియ్య, రాజగోపాలం, నిరంజన్, జముడిగాని భుజంగరావు, శ్రీరామ్మూర్తి, దాడిగ గోపి, పెనుమూలికి చెందిన ఎస్‌కే జానీ, రహంతుల్లా, చెల్లంచెర్ల సాంబశివరావు, తోకల బాలాజీ, ఏసం శ్రీనివాసరావు, ఎం.దుర్గారావు, ఎస్‌కే ఖాదర్‌బాషా, పోపూరి బాలస్వామి, తుమ్మపూడికి చెందిన బి.రామదాసు తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో ఫుల్ జోష్

మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతోంది. కార్యకర్తల స్థాయినుంచి మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి వైసీపీ నాయకులందరూ వరుసబెట్టి టీడీపీలో చేరిపోతున్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి అప్రతిహతంగా సాగుతున్న ఈ వలసలను అడ్డుకోవడానికి వైసీపీ అధిష్టానం శాయశక్తులా కృషి చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం వుండడం లేదు. టీడీపీలోకి చేరనున్న వైసీపీ నాయకులతో విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి అగ్రనాయకులందరూ అసంతృప్త వైసీపి నాయకులతో దఫదఫాలుగా చర్చలు జరుపుతున్నప్పటికీ వలసలను మాత్రం నిరోధించలేకపోతున్నారు. ఈ పరిణామాలు వైసీపీ అధిష్టానంలో గుబులు పుట్టిస్తున్నాయి. మరోవక్క భారీ చేరికలతో టీడీపీ ఫుల్ జోష్‌లో వుంది.

మెగా జాబ్ మేళా విజయవంతం

● 2,500 మంది హాజరు.. 500 మందికి నియామకపత్రాలు అందజేత
● ఐదేళ్లలో గురజాలలో నిరుద్యోగ సమస్య లేకుండా కృషి చేస్తా: యరపతినేని



జాబ్‌మేళాకు హాజరైన గురజాల నియోజకవర్గ యువతీ యువకులు

పిడుగురాళ్ల, జనవరి 27: రాబోయే ఐదేళ్లలో గురజాల నియోజకవర్గంలో ఉన్న యువతీ యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పెట్టుకున్నానని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గురజాలలో మెగా జాబ్‌మేళా యరపతినేని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పల్నాడు వ్యవసాయమే ఆధారంగా వుండేదని, గత పదేళ్లుగా యువత ఉన్నత విద్యను అభ్యసించి దేశ, విదేశాలకు తరలిపోతున్నారన్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో హైటెక్‌సిటీని చంద్రబాబు ఏర్పాటు చేస్తే అప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు హైటెక్ సిటీ గురించి అవహేళనగా మాట్లాడారని, ఇప్పుడు దేశానికే హైటెక్ సిటీ ఆదర్శంగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో విశాఖ, తిరుపతి, విజయవాడలలో ఐటి పరిశ్రమలు తీసుకొస్తే వైసీపీ హయాంలో వున్నవి కూడా పక్క రాష్ట్రాలకు తరలి పోయాయ న్నారు. గురజాల నియోజకవర్గం మొత్తం మీద ఓ యూత్ పాలసీని తీసుకొచ్చి పిడుగురాళ్ల, దాచేపల్లి ప్రాంతాలలో 400 ఎకరాలలో వివిధ రకాల పరిశ్రమలు పెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాల ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించనున్నట్లు యరపతినేని వివరించారు. ఫిబ్రవరి నెలలో మరో జాబ్ మేళా నిర్వహించనున్నటు తెలిపారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 2,500 మందికి పైగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని హాజరయ్యారు. ఈ జాబ్‌మేళాకు సుమారు 53 కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలైన టెక్ మహీంద్ర, ఎసెన్సర్, ఫ్లిప్‌కార్ట్, డైకిన్, డిక్సన్, పేటీఎం, ఎంఫసిస్, తదితర కంపెనీలు ఉద్యోగ మేళాకు హాజరయ్యాయి. అనంతరం సుమారు 500 మందికిపైగా వారి వారి విద్యార్హతలను బట్టి పలు కంపెనీలకు ఎంపికకాగా వారందరికీ యరపతినేని నియామకపత్రాలు అందజేశారు.

సీడీపీవో సీనియర్ అసిస్టెంట్ బాషా సస్పెన్షన్

● 'అధికార' నీడలో ఏళ్ల తరబడి ఆకృత్యాలు ● ఇప్పటికే రెండు పర్యాయాలు సస్పెండైనా మారని వైనం

గుంటూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సమగ్రశిశు సంక్షేమ శాఖ పరిధిలోని గుంటూరు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కార్యాలయ(సీడీపీఓ) సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కే జానీ బాషాపై సస్పెన్షన్ వేటు పడింది. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లపై బాషా చేస్తున్న లైంగిక వేధింపుల నేపథ్యంలో రీజనల్ జాయింట్ డెరెక్టర్(ఎఫ్ఏసీ) కె.మాధురి అతణ్ణి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. గత రెండేళ్లుగా అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. బాషాపై వస్తున్న ఆరోపణలు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉష శ్రీచరణ్ వరకూ వెళ్లడంతో అధికారులు విధిలేని పరిస్థితిలో అతణ్ణి సస్పెండ్ చేసినట్లు చర్చ జరుగుతోంది.

'అధికార' అండదండలు?

బాషాపై ఏడాదిన్నర క్రితమే అధికారులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు అసభ్యకరమైన వాట్సాప్ మెసేజులు పంపించడం, ద్వంద్వార్థం వచ్చేలా మాట్లాడడంతో పలువురు ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో వారు యూనియన్‌ను ఆశ్రయించగా సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ సంఘం అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అయితే బాషా సామాజిక వర్గానికి చెందిన అధికారపార్టీ ప్రజాప్రతినిధి, కార్పొరేషన్‌కు చెందిన మరో ప్రజా ప్రతినిధి జోక్యం కారణంగానే అతడిపై చర్యలు తీసుకోలేదని యూనియన్ నేతలు బలంగా ఆరోపిస్తు న్నారు. అదే సమయంలో స్థానిక అధికారిణి ఒకరు ఆయనను కాపాడేందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది.

ఆరోపణల వెల్లువ..

గుంటూరు సీడీపీఓకి రావడానికి ముందు పొన్నూరులో పనిచేసే సమయంలో లైంగిక వేదింపుల ఆరోపణలపై బాషా రెండుసార్లు సస్పెండైనట్లు ఉద్యోగులు చెబుతున్నారు. దీనికి తోడు అతనిపై పలు అవినీతి ఆరోపణలు వున్నాయి. గుంటూరు పరిధిలో వున్న అంగన్‌వాడీ సెంటర్లు అన్నీ తమ పదేళ్ల రికార్డులు చూపాలని తానే బయటి వ్యక్తులతో ఆర్టీఐ వేయించి, ఆ ఆర్టీఐ ఆధారంగా ఆ రికార్డులు సెంటర్లలో వున్నా లేకపోయినా తాను మేనేజ్ చేస్తానని చెప్పి ఒక్కో సెంటర్ నుంచి నగదు వసూలు చేశాడన్న ఆరోపణలు గతంలో వచ్చాయి. అలాగే పదోన్నతులకు సిఫారసు చేస్తానని భారీ మొత్తంలో వసూలు చేసినట్లు మరి కొన్ని ఆరోపణలు వున్నాయి. ఈ అంశాలన్నీ చిలువలు పలువలుగా మారి చివరికి ఆ శాఖ మంత్రి వరకూ వెళ్లాయి. దీంతో అతణ్ణి సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికి రెండు సార్లు సస్పెండైనా అతడి తీరులో ఎలాంటి మార్పు లేదని, అతణ్ణి శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

ఎక్సైజ్ సీఐల బదిలీ

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 27: ఎక్సైజ్ సీఐలను బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎం వెంకటరెడ్డిని గుంటూరు డీసీ స్క్వాడ్ నుంచి ఒంగోలు ఏసీ విజిలెన్స్‌కు, వై అశోక్‌కుమార్‌ను విజయవాడ డిస్టలరీ నుంచి గుంటూరు డీసీ స్క్వాడ్‌కు, రేఖా రెడ్డిని గుంటూరు డిపో నుంచి విజయవాడ డిస్టలరీ వింగ్‌కు, కోటేశ్వరరావును గుంటూరు డిపో నుంచి మార్కాపురం డిపోకు, ఎస్ రామారావును నెల్లూరు డిపో నుంచి గుంటూరు డిపోకు, బీ కిషోర్‌ను ఓజిలి డిపో నుంచి గుంటూరు డిపోకు బదిలీ చేశారు. అదేవిధంగా శ్రీనివాసమూర్తిని తెనాలి డిపో నుంచి డిస్టలరీ వింగ్‌కు, కరీం బేగంను ఒంగోలు డిపో నుంచి తెనాలి డిపోకు, ఎండీ బాషాను నరసరావుపేట డిపో నుంచి ఓజిలి డిపోకు, ఎం ప్రమీలను నరసరావుపేట డిపో నుంచి డిస్టలరీ వింగ్‌కు, బుజ్జిబాబును మార్కాపురం నుంచి నరసరావుపేట డిపోకు, శ్రీరామ్‌ప్రసాద్‌ను డిస్టలరీ వింగ్ నుంచి నరసరావుపేట డిపోకు బదిలీ చేశారు. వీరితోపాటు మరో 12 మంది ఎక్సైజ్ ఎస్‌ఐలను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఏపీసీసీ వార్ రూమ్ కమిటీ కో ఆర్డినేటర్‌గా సోమశేఖర్

గుంటూరు, జనవరి 27: నూతనంగా ఏర్పడిన ఏపీసీసీ వార్ రూమ్ కమిటీ కో ఆర్డినేటర్‌గా వడ్డి సోమశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. రేపల్లె తాలూకా వడ్డీవారిపాలెంనకు చెందిన సోమశేఖర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ప్రొఫెషనల్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. సోమశేఖర్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

రాజధాని రైతులను రోడ్డున నిలబెట్టారు

● 1502వ రోజుకు రైతుల ఆందోళనలు



వెంకటపాలెం ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు జనవరి 27: ఎంత తొక్కాలని చూస్తే.. రాజధాని అమరావతి అంత పైకి ఎదుగుతుందని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1502వ రోజుకు చేరున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడారు. అమరావతిలో భూములు కొట్టేయటానికి వీలు లేదనే విశాఖ రాజధాని అని నాటకాలు ఆడుతున్నారన్నారు. అక్కడ కారుచౌకగా కొన్న వేల ఎకరాల భూముల ధరలు పెంచుకోవటానికి అమరావతిని చంపేయాలనుకున్నారని అన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులను అక్కున చేర్చుకోవాల్సి ఉండగా నడిరోడ్డు మీద నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రతిఫలంగా వైసీపీ ప్రభుత్వం అడ్రస్ లేకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా మించి పోయింది లేదు.. అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559


బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

రాష్ట్రానికి పట్టిన చీడ జగన్

● మాజీ మంత్రి దేవినేని ఉమ




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమ, పక్కన బి.రామాంజనేయులు

ప్రత్తిపాడు, జనవరి 27: రాష్ట్రానికి పట్టిన చీడ జగన్‌మోహన్ రెడ్డి.. ఆయన్ను బంగాళాఖాతంలో.. 161 అడుగుల గోతిలో పూడ్చి పెట్టాలని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. ఈ నెల 29న చంద్రబాబు నాయుడు పర్యటనను పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పొడిగింపు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నారుమళ్లకు పులిచింతల నీళ్ల ఎందుకు వదలలేదు అని ఓట్లు అడగటానికి వచ్చిన వైసీపీ నాయకులను నిలదీయాలన్నారు. పంట నష్టపరిహారం డబ్బులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే దమ్ము, ధైర్యం నీకు ఉందా అంటూ జగన్ రెడ్డి అంటూ సూటిగా ప్రశ్నించారు. వెలుగొండ టర్నల్‌లో నీళ్ల ఇవ్వకుండానే, ధర్మల్ పనులు పూర్తి చేయకుండానే సిగ్గు లేకుండా ఫిబ్రవరిలో జాతికి అంకితం అంటూ ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని రానున్న ఎన్నికల్లో నిన్ను పత్తా లేకుండా పంపడం ఖాయమన్నారు. చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బి.రామాంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు వందనాదేవి, మండల పరిశీలకులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, తెలుగురైతు రాష్ట్ర మీడియా కోర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శివరామప్రసాద్, బీసీ నాయకులు భగత్, కల్లూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, అయినంపూడి నాగేశ్వరరావు, ఇనగంటి సుధాకర్, వెలివెల్లి సుబ్బారావు, నాగరాజు, అంకాళం కోటేశ్వరరావు, పాలేటి సాంబశివరావు, రామ్మోహనరావు, మాకినేని జగన్, జాగర్లమూడి మల్లేశ్వరరావు, మల్లంపాటి శేషగిరిరావు, దూపాటి కోటేశ్వరరావు, శివయ్య, కనపర్తి అనిల్, బసవబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదనందిపాడు, వట్టిచెరుకూరు మండల గ్రామాల్లో దేవినేని ఉమా పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు.

క్రైస్తవ జీవితం ఆదర్శనీయం

● జె.శామ్యూల్ కిరణ్ ● రెండో రోజు బైబిల్ మహోత్సవాలకు పోటెత్తిన భక్తులు



ప్రసంగిస్తున్న శామ్యూల్ కిరణ్

పెదకాకాని, జనవరి 27: క్రైస్తవ జీవితం ఆధునిక మానవాళికి ఆదర్శనీయమని బైబిల్ మిషన్ అధ్యక్షులు జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట జరుగుతున్న బైబిల్ మిషన్ 86వ మహోత్సవాలకు రెండో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, మహా రాష్ట్ర, ఒడిస్సా, ఢిల్లీ నుంచి పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ మహో త్సవాల్లో ఆయన మాట్లాడుతూ ఏక మనసుతో దేవుని ప్రార్థించ డం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. బైబిల్‌లో ప్రాముఖ్యతను సంతరించుకున్న 24 గురు పెద్దల గురించి ఆయన వివరించారు. క్రైస్తవులు మాదిరికరమైన జీవితాన్ని అవలంబించాలన్నారు. దేవుని కోసం సాక్షులుగా నిలవాలని కోరారు. అనంతరం పాస్టర్లు కె.అలెగ్జాండర్, పి.దేవకుమార్, కె.ప్రశాంత్‌కుమార్, ఇమ్మానియేల్ దేవదాస్, వై.శామ్యూల్ ప్రకాష్, యేసేపు, జీవన్ దేవదాసు, ఎలీషా దాస్, దేవదాసు లూథరన్ బాబు తదితరులు దైవ సందేశాన్నందించారు. పెదకాకాని స్వస్థిశాలకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో ఈ క్రమంలో మహోత్సవాల ప్రాంగణం నుంచి ప్రత్యేక ఉచిత బస్సుల ప్రయాణం సదుపాయాన్ని నిర్వాహకులు చేపట్టారు.

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ గుంటూరు సిటీలోని ప్రముఖ కూల్ డ్రింక్స్, స్వీట్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్, యువకులు కావలెను. సంప్రదించండి సెల్ నెం: 94411 21025, 99499 67369.
AJG-184473

➾ గుంటూరు సిటీలోని కొత్తపేటలోని ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్య భర్తలకు ప్రాధాన్యత వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 98661 32826, 94411 21025.
AJG-184472

➾ ఎలక్ట్రానిక్ కాటాల షాపు నందు పనిచేయుటకు యువకులు కావలెను. వయస్సు : 30 సం॥లోపు అర్హత : 10th or ITI సంప్ర॥ బాబు స్కేల్స్, గుంటూరు సెల్ నెం: 9247328868.
AJG-184474

➾ లక్ష్మి స్పేర్స్, లాలాపేట, గుంటూరు నందు పనిచేయుటకు మిక్సి, కుక్కర్, గ్రైండర్ ఎలక్ట్రిషన్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 9399906939, 9866430484.
AJG-184471

➾ తెనాలి చెంచుపేటలో శ్రీ వెంకటేశ్వర HP Gas కంపెనీ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (కంప్యూటర్ అనుభవం ఉన్నవారు) మెకానిక్స్, డెలివరీ బాయ్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సెల్ :9849381114
AJG-184088

➾ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్ VRS స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణీలు, టీచర్స్ రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 35-65 Yrs, Q: ఇంటర్ +, సంప్ర॥ 99633 96899.
AJG-166958

➾ గుంటూరులో ప్రముఖ కంపెనీలో పని చేయుటకు హిందీ బాష మరియు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఎంప్లాయిస్ కావలెను. సోషల్ మీడియా బాగా తెలిసిన వారికి ప్రాముఖ్యత. Cell No : 94932 41199, 90000 13471.
AJG-184526

➾ PROs for a CBSE affiliated Boarding School with International Standards spread over 4 acres located in Chittoor, Con:93918 14216, 90146 37575.
AJT-4379

అమ్మకం

➾ గుంటూరుకు అత్యంత సమీపంలో అంకిరెడ్డిపాలెం రోడ్డు (ఇన్నర్ రింగ్‌రోడ్డు - నల్లపాడు) లో కన్నా టవర్స్ అపార్ట్‌మెంట్ నందు 204 నంబర్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8790907243, 9440613331
AJG-151745

రియల్ ఎస్టేట్

➾ గుంటూరు నుంచి అమరావతి వెళ్ళే దారిలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రక్కన నివాసయోగ్యమైన స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 99591 27008.
AJG-184475

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెంగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కుంచేరు, కాజా, మరెక్కడైనా ప్లాట్లు అ/కొ. సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 9492770739, 8919562183.
SAAA-681

స్థలం అమ్మకము

➾ గుంటూరు సిటీ పాత గుంటూరులో మానూరివారి వీధిలో 67 గజముల స్థలం అమ్మబడును. వివరాలకు : B S Rao, Phone No: 9490020123
AJG-184456

➾ నెల్లూరు జిల్లా రామాయపట్నంకు దగ్గరలో పొలాలు, స్థలాలు. కందుకూరు బైపాస్ ప్రక్కన పొలాలు, స్థలాలు అమ్మబడును. టౌన్‌లో కట్టిన ఇల్లు, ఇల్ల స్థలాలు కలవు. సంప్ర. 9704250705
AJO-183661

ఇల్లు అమ్మకము

➾ తెనాలి చెంచుపేట అమరావతి ఫ్లాట్స్ ఇండోర్ స్టేడియం దగ్గర 107 చ॥గ॥లో కార్ పార్కింగ్‌తో సౌత్ ఫేసింగ్ గల నూతనంగా నిర్మించిన బిల్డింగ్ అమ్మకము. సంప్ర॥ 8317515274
AJG-166757

FLAT FOR SALE

➾ గుంటూరు సిటీ, పండరీపురం, 5వ లైను, తులసి మేఫెయిర్ అపార్ట్‌మెంట్‌లో 1120 & 1230 Sft., 2 BHK East & West ఫేసింగ్, ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ బుకింగ్స్ కలదు. సంప్ర॥ 8328419438, 9393937179.
KC-1060

➾ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ నార్మ్స్ ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. సంప్ర॥ 9848587654, 9393937179.
KC-1061

అద్దెకు

➾ గుంటూరు, బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో అమరావతి ఫుడ్ కోర్టు పైన 2వ ఫ్లోర్ లోని షాపు వ్యాపారములకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 70364 30653, 79935 64165.
AJG-166997

➾ గుంటూరు బృందావన్ గార్డెన్స్, NTR స్టేడియం, Opp. NTR వీధిలో సింగిల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు కలదు. హిందువులకు మాత్రమే. చౌదరి, సెల్ : 9985251888.
AJG-184470

➾ ఆఫీస్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును : గుంటూరు సిటీ, అరండల్‌పేట 3/4, శివాలయం దగ్గర డోరు నెం: 6-3-9 నెంబరు గల మూడు అంతస్తుల నూతన దాబా యిల్లు గ్రౌండ్ ఫ్లోర్ - 450 చ॥అ॥లు, I, II & III ఫ్లోర్స్ - 1426 X 3= 4278 చ॥అ॥లు, భవనము అద్దెకు యివ్వబడును. లిఫ్ట్, స్కూటర్, కార్ పార్కింగ్ కలదు. సంప్రదించవలసిన నెంబర్స్ : 9502322477, 9440178675.
AJG-184468

కమర్షియల్

➾ గుంటూరు, జిన్నాటవర్ సెంటర్లోని ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్లో 20X20 ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నది అద్దెకు కావలసినవారు సంప్రదించండి : 0863-2220092.
AAA-8608

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-166894

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449.
AJG-166977

➾ పాత బిల్డింగ్‌లు, పెంకుటిళ్ళు, రేకుల షెడ్‌లు, పగలకొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్రదించగలరు ఫోన్ : 9573932108.
SAAA-683

బోర్ వెల్స్

➾ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.
AAA-8174

EDUCATION

➾ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801.
NAM-432

ఆయుర్వేదం

➾ అంగస్తంభన లేకపోవడం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు మూలికౌషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చు. డా. సిహెచ్. రామకృష్ణ, VJA సెల్ : 84650 56299
AJB-896

బిజినెస్ ఆఫర్

➾ హార్డ్‌వేర్ షాపు లీజుకి ఇవ్వబడును. సామానులతో కలిపి స్పాట్ పేమెంట్, స్పాట్ సెటిల్మెంట్. అడ్రస్ : గుంటూరు, అమరావతిరోడ్ రామా బిల్డింగ్ సెంటర్, St. Ann's స్కూల్ Opp. లైన్. సంప్ర॥ 7893893012.
AJG-184527

గోల్డ్ ఫైనాన్స్

➾ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్కు బట్టి రేటు. స్పాట్ క్యాష్ సెల్: 77801 13535
AJB-181869

సినిమా ఛాన్స్

నటీ నటులు కావలెను

➾ స్వరలయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మేము తీయబోయే లఘుచిత్రంలో నటించుటకు 20-30 సం॥ల మధ్య గల యువతీ యువకులు కావలెను. గుంటూరు, తెనాలి ప్రాంతీయులకు ప్రాధాన్యత ఆసక్తి గల వారు వివరాలను క్లోజప్, బస్ట్ సైజ్ చిత్రములను చరవాణి సంఖ్య : 9849421908కు ఫిబ్రవరి 12లోపు పంపగలరు. ఈ విషయమై ఫోన్ కాల్స్ చేయవలదు. ఎంపిక చేసిన వారి వివరములను ఫిబ్రవరి 15న మేము తెలుపగలము.
AJG-184254

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె


వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో వేగేశన నరేంద్రవర్మ

టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

బాపట్ల, జనవరి 27 : మండలంలోని పలు గ్రామాలు నుంచి వైసీపీ శ్రేణులు శనివారం టీడీపీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పూండ్ల గ్రామం నుంచి 10 మంది, ఈతేరు గ్రామం నుంచి 10 మంది, మర్రిపూడి గ్రామం నుంచి 50 మంది చొప్పున మొత్తం 70 మంది తెలుగుదేశంలో చేరారు. ఒకటవ క్లస్టర్ ఇన్‌చార్జి ఇనగంటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేంద్రవర్మ వారందరిని టీడీపీలో చేర్చుకున్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ సైనికునివలే పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, పాల్, సుబ్బరాజు, మాణిక్యారావు, మహేంద్రనాథ్‌చౌదరి, మన్నె సాంబు, అమర్‌నాథ్, రమేష్‌రెడ్డి, దాసరి యోహాను, బడుగు నాగేశ్వరరావు, కారుమంచి నాగరాజు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

● నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నామన

బాపట్ల టౌన్, జనవరి 27 : వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ళుగా ఆ పార్టీ నాయకులే ఆర్థికంగా అభివృద్ధి చెందారు కాని నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నామన వెంకటశివన్నారాయణ అన్నారు. చీలురోడ్డులో నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నాలుగు రోడ్లు వేసి అభివృద్ధి చేశారని గొప్పలు చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కొత్తగా వేసిన రైల్వేస్టేషన్ రోడ్డు, తహసీల్దార్ ఆఫీస్ ముందు రోడ్డు, భీమావారిపాలెంలో ఉన్న రోడ్డుపై కొద్దిపాటి వర్షానికే వర్షం నీరు నిలిచిపోతుందని దీంతో వాహనదారులు నానా ఇక్కట్లు పడుతున్నారన్నారు. కొండుభొట్లవారిపాలెం గ్రామం 20 సంవత్సరాలు క్రితమే అభివృద్ధి చెందిందని ప్రస్తుతం కొత్తగా వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందేమిలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి అంటే నాలుగురోడ్లు వేయటం కాదని, ఆర్థికంగా, వ్యాపారపరంగా, ఉద్యోగరీత్యా అవకాశాలను ప్రజలకు కల్పించటమేనని సూచించారు. కనీసం ఏ ఒక్క పరిశ్రమను కూడా స్థాపించకుండా ఉద్యోగావకాశాలు కల్పించకుండా అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నాయకులకు సరైన సమాధానం చెబుతామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీ కృష్ణ, గొట్టిపాటి శ్రీకృష్ణ, సుజిత్, షేక్.కరీముల్లా, సయ్యద్‌సలీం, చామర్తి కిషోర్, శ్యామ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫిట్ ఇండియా 5కే రన్

బాపట్ల, జనవరి 27 : బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐసిటిఈ ఆదేశాల మేరకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం సహకారంతో కెప్టెన్ ఓ.శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం ఫిట్ ఇండియా 5కే రన్ నిర్వహించారు. మనజీవితంలో నడక, పరుగు అవసరం గురించి చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి వల్ల అనేక మంది గుండెజబ్బులు, క్యాన్సర్ భారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మరణాలను తగ్గించి మంచి ఆరోగ్యాన్ని పొందాలంటే జీవితంలో కొంత సమయం నడక, పరుగుకు కేటాయించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినులు పాల్గొని కళాశాల దగ్గర నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు వెళ్ళి తిరిగి కళాశాలకు వచ్చారు. 250 మంది విద్యార్థినులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


విద్యార్థులతో కలిసి 5కే రన్ చేస్తున్న మానం నాగేశ్వరరావు తదితరులు

తెలుగు నాటక రంగ ఘనాపాటి డాక్టర్ కొర్రపాటి

● సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ

బాపట్లటౌన్, జనవరి 27 : తెలుగు నాటక రంగ ఘనాపాటి డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు అని, 130కుపైగా నాటికలు రాసి తెలుగునాటక రంగాన్ని సుసంపన్నం చేశారని సినీ రచయిత, నవల రచయితగా పేరు ప్రఖ్యాతులుగడించారని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. కొర్రపాటి గంగాధరరావు 38వ వర్ధంతి కార్యక్రమంలో శనివారం సాహితిభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు, డాక్టర్ శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ ప్రేక్షకుల హృదయాలలో పదికాలల పాటు నిలిచిపోయే పాత్రలను తీర్చిదిద్దటంలో ఆయన సిద్ధహస్తులన్నారు. అనంతరం సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, సాహితిభారతి కోశాధికారి ఆదంషఫి, ఎం.మాల్యాద్రిరావు, ఎస్.కృష్ణ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు కొర్రపాటి గంగాధరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేడు శ్రీబగళాముఖి అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల వేలం

పిట్టలవానిపాలెం, జనవరి 27 : మండల పరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల వేలం పాట ఆదివారం ఉదయం 11 గంటలు నుంచి జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ఈ వేలం పాట సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించటం జరుగుతుందని ఆసక్తి కలిగిన భక్తులు, మహిళ భక్తులు పాల్గొని ఈ వేలంపాట సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీసీల అభ్యున్నతికే టీడీపీ జయహో బీసీ కార్యక్రమం

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, జనవరి 27 : బీసీల అభ్యున్నతి కోసమే టీడీపీ జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. నియోజకవర్గంలో రెండు రోజుల పాటు జరగనున్న జయహో బీసీ కార్యక్రమాన్ని స్థానిక వాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపంలో శనివారం ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 4వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జయహో బీసీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బాపట్ల పార్లమెంటు పరిధిలో వేమూరు నియోజకవర్గంలో జయహో బీసీ సభలు నిర్వహిస్తున్నామన్నారు. బీసీ వర్గాలే టీడీపీకి అండ అని బలహీన వర్గాల అండతోనే ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆయన బాటలోనే చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తుల వారికి పనిముట్లు అందజేశారని, బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించి జీవనోపాధిని కల్పించారన్నారు. రాజకీయాల్లో బీసీలకు గుర్తింపు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. నమ్మి ఓట్లు వేసిన అన్ని వర్గాల ప్రజల్ని జగన్‌రెడ్డి మోసం చేశారన్నారు. వైసీపీ నిర్వహిస్తున్న సాధికార బస్సు యాత్రలు తుస్సుమన్నాయని ప్రజలు లేక వెలవెలబోయాయని ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయని ఆయన చెప్పారు. చంద్రబాబునాయుడును అక్రమంగా జైలుకు పంపించి జగన్‌రెడ్డి శునకానందం పొందాడని రానున్న రోజుల్లో బీసీలు ఐక్యంగా పోరాడితే ఆర్థిక నేరస్తుడు జగన్‌రెడ్డి శాశ్వతంగా జైలుకు వెళ్ళడం ఖాయమని ఆయన చెప్పారు. బీసీలు టీడీపీ వెంట ఉన్నారనే అక్కసుతోనే బీసీలపై దండయాత్ర చేస్తున్నాడని, సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్ళించి ఆదరణ పథకాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి బీసీ ద్రోహిగా నిలిచాడన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని, బీసీ రక్షణకు ప్రత్యేక చట్టం రాబోయే రోజుల్లో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటివి చంద్రబాబు ప్రకటించిన గొప్ప పథకాలతో ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. అనంతరం భట్టిప్రోలు నుంచి పెదపులివర్రు, వెల్లటూరు మీదుగా దోనేపూడి, కొల్లూరు వరకు ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, బీసీ నాయకులు బట్టు మల్లికార్జునరావు, రాయన ప్రసాద్, చందోలు పృథ్వీలత, కౌతరపు జనార్ధన్, దివి రాంబాబు, దీపాల శివప్రసాద్, కుక్కల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు కనపర్తి సుందరరావు, యడ్ల జయశీలరావు, జనసేన పార్టీ జిల్లా నాయకురాలు సోమరౌతు అనూరాధ పాల్గొన్నారు. కొల్లూరు మండలం క్రాప గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శ్రీనివాసరావు శనివారం భట్టిప్రోలులో జరిగిన జయహో బీసీ సభలో టీడీపీలో చేరారు. శ్రీనివాసరావుకు మాజీ మంత్రి ఆనందబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు మైనేని మురళీకృష్ణ, కె.మధుసూదనప్రసాద్ పాల్గొన్నారు.

కొల్లూరులో భోజన విరామం

కొల్లూరు, జనవరి 27 : టీడీపీ తలపెట్టిన నియోజకవర్గ జయహో బీసీ ర్యాలీలో పాల్గొన్న వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. శనివారం భట్టిప్రోలులో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ ర్యాలీలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ భోజన ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం ర్యాలీ కొల్లూరు చేరుకుని భోజనాల అనంతరం మళ్లీ తిరిగి బైక్ ర్యాలీగా మాజీ మంత్రి వెంట బీసీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఖజానాధికారి శివకామేశ్వరి

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శివకామేశ్వరి

బాపట్ల, జనవరి 27 : ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరించటానికి కృషి చేస్తానని జిల్లా ఖజానాధికారి శివకామేశ్వరి తెలిపారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా శాఖ కార్యాలయంలో అధ్యక్షుడు చెరుకూరు సుబ్బారావు అధ్యక్షతన పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. శివకామేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని అసోసియేషన్ సభ్యుల అనుమానాలను నివృత్తి చేశారు. గుంటూరు జిల్లా శాఖా అధ్యక్షులు కె.నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ పునరుద్ధరించాలని, ఆరోగ్యకార్డులపై క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ జరిగేటట్లు ఆసుపత్రులకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. పొన్నూరు మండలశాఖాధ్యక్షులు జి.ప్రసాదరావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు చెరుకూరి సుబ్బారావులు మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు జి.శివప్రసాద్, ఎస్.ధానమ్మ, ఎ.శివాజి, బక్కా ప్రసాదరావు, లక్ష్మీసరోజినీ, గొట్టి కళ్యాణరావు, ఎం.రవీంద్రనాథ్‌వర్మ, టి.సరోజినీ, గడ్డం ఏలియా తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా శాఖా ఉపాధ్యక్షుడు షేక్ జిలానీ, రేపల్లె అధ్యక్షుడు జె.సుబ్బారావు, చెరుకుపల్లి మండల శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, నగరం అధ్యక్షులు వై.సీతాపతి, చినగంజం అధ్యక్షులు నాగేశ్వరరావు, కర్లపాలెం అధ్యక్షులు రమేష్, ఆర్టీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఘర్షణ

● ఓ క్రీడాకారుడికి గాయాలు

కొల్లూరు, జనవరి 27 : ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో ఇరు జట్ల క్రీడాకారులు ఘర్షణ పడి కొట్టుకున్న సంఘటన శనివారం మధ్యాహ్నం కొల్లూరులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భట్టిప్రోలు, వేమూరు మండలాలకు చెందిన క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో తలపడ్డారు. భట్టిప్రోలు జట్టుకు 42 పాయింట్లు, వేమూరు జట్టుకు 15 పాయింట్లు రాగా, భట్టిప్రోలు జట్టు క్రీడాకారులు కూతకు వెళ్లగా వేమూరు జట్టు క్రీడాకారులు అతనిని పట్టుకోగా రిఫరీ వేమూరు జట్టుకు పాయింట్ కేటాయించారు. అయినా వేమూరు జట్టు క్రీడాకారులు భట్టిప్రోలు జట్టు క్రీడాకారుడిని విడువకుండా కొడుతుండటంతో తమ జట్టు క్రీడాకారుడిపై దాడిని చూసిన మిగతా వారు కూడా వేమూరు జట్టు క్రీడాకారులపై దాడికి దిగారు. ఈ నేపథ్యంలో వేమూరు జట్టులోని క్రీడాకారుడు తలకు గాయమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ రాజ్యలక్ష్మి క్రీడా మైదానానికి చేరుకుని ఘర్షణ పడిన వారిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. వేమూరు జట్టులో గాయపడిన యువకుడి నుంచి ఫిర్యాదు తీసుకుని వివరాలు సేకరించారు. బేతపూడి సాంబశివరావును విడవకుండా కొడుతుండగా సోమరౌతు మహేష్ అడ్డు వెళ్లగా తిరుమలశెట్టి గోపికృష్ణ, కొమ్ము కల్యాణ్, బండి సాయికిరణ్‌లు కొట్టి గాయపరిచారు. ఫిర్యాదుపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ తెలిపారు.


ఘర్షణ పడిన క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రాజ్యలక్ష్మి

మహిళా సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే కోన

బాపట్ల, జనవరి 27 : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి పని చేస్తున్నదని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. వైఎస్సార్ ఆసరా నాల్గొవ విడత నగదు జమ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బివి.నాథ్ ఆడిటోరియంలో శనివారం ఉదయం పట్టణ మహిళా సమైక్య సభ్యులతో సమావేశమయ్యారు. సాయంత్రం మండల సమైక్య సభ్యులతో సమావేశమై వారిని ఉద్దేశించి ప్రసంగించారు. బాపట్ల మండలంలో నాల్గో విడతగా 1600 సంఘాలలోని 16,091 మంది మహిళలకు రూ.16.36 కోట్లు నేరుగా మహిళా సంఘాల పొదుపు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ కృష్ణ, ఎంపీపీ చినపోతుల హరిబాబు, జడ్పీటీసీ పిన్నిబోయన ఎస్తేరు రాణి, మండల జేసీఎస్ కన్వీనర్ డేవిడ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వైఎస్సార్ క్రాంతి పథకం ఏరియా కోఆర్డినేటర్ యు.సుబ్బారావు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ సమైక్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, వైసీపీ పట్టణాధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, ఇనగంటి మాల్యాద్రి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, మెప్మా సీఎంఎం డి.హనుమానాయక్, సీకే నాయుడు, సీవోలు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.


మహిళా సమైక్య సంఘానికి మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

ఇళ్ల స్థలాల దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి : జేసీ

బాపట్ల, జనవరి 27 : జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల దరఖాస్తుల విచారణ తహసీల్దార్లు తక్షణమే పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ఆదేశించారు. ఈ విషయమై శనివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తహసీల్దార్‌లకు సూచనలు చేశారు. స్థలాలకు అవసరమైన భూమిని గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వ భూమిని గుర్తించాలని లేకుంటే ప్రైవేట్ స్థలాలను ఎంపిక చేయాలన్నారు. గుర్తించిన భూమికి సంబంధించిన విలువను నిర్ధారించి నివేదిక తయారు చేయాలన్నారు. విచారణ పూర్తి చేసిన దరఖాస్తులపై సోమవారం నాటికి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, సమాచారశాఖ సహాయసంచాలకులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడిగా ధనరాజు

బాపట్ల, జనవరి 27 : జిల్లా వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షుడిగా అద్దంకి ఏడీఏ కె.ధనరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం సంఘ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ సత్తార్, విజయనిర్మల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యవసాయాధికారుల సంఘ అధ్యక్షుడు బాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి మురళీ కిషోర్, ప్రేమసాగర్‌లు ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ధనరాజు, ఉపాధ్యక్షులుగా ఆర్.లావణ్య, కార్యదర్శిగా వెంకటకృష్ణ, కోశాధికారిగా లోకేశ్వరి, జాయింట్ సెక్రటరీగా ఆర్.విజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం

రేపల్లె, జనవరి 27 : పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయటం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జెండాచెట్టు, మసీద్ సెంటర్ వద్ద నుంచి రింగ్‌రోడ్డు సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా, రింగ్‌రోడ్డు సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ వరకు, నేతాజీనగర్, ప్రభుత్వ కార్యాలయాలు, చిన్న మసీదు ప్రాంతాల్లో శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

జిల్లా ఇన్‌చార్జి రవాణాశాఖాధికారిగా ప్రసాదరావు

బాపట్ల, జనవరి 27 : జిల్లా ఇన్‌చార్జి రవాణాశాఖాధికారిగా కె.ప్రసాదరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా రవాణాశాఖాధికారి ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ఉప కమిషనర్‌గా పదోన్నతి పొందటంతో ఆయన స్థానంలో ప్రసాదరావును నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాదరావు మర్యాదపూర్వకంగా చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పదోన్నతిపై వెళుతున్న రవాణాశాఖాధికారికి సన్మానం

బాపట్ల, జనవరి 27 : జిల్లా రవాణాశాఖాధికారి ఎ.చంద్రశేఖర్‌రెడ్డికి రవాణాశాఖ ఉప కమిషనర్‌గా పదోన్నతి లభించింది. బదిలీపై వెళుతున్న ఆయనను శనివారం రవాణా శాఖా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రం ఏర్పడిన దగ్గర నుంచి ఆయన అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మోటారు వాహనాల తనిఖీ అధికారి రంగారావు, ఇన్‌చార్జి జిల్లా అధికారి కె.ప్రసాదరావు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి

● వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ

బాపట్ల, జనవరి 27 : పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని టౌన్‌హాలు ప్రాంగణంలో నిర్వహించే ఈ శిబిరం ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

బాపట్ల, జనవరి 27 : ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 29, 30, 31 తేదీలలో ఉదయం 10.30 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి జి.ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వినియోగదారులు పాల్గొని తమ అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి తెలియజేయాల్సిందిగా ఆయన కోరారు.

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

బాపట్ల, జనవరి 27 : సూర్యలంక రోడ్డులోని కనకాద్రి నగర్ వద్ద రోడ్డు దాటుతున్న ప్రశాంతకుమారిని ముత్తాయపాలెం వైపు నుంచి బాపట్ల వైపు వస్తున్న బైక్ ఢీకొట్టింది. దీంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108కు కాల్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్‌లో ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఓటర్ల జాబితాలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

● దొంగ ఓట్లు తొలగించాలని లేఖ రాసినా స్పందించని అధికారులు

● ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి... ఎమ్మెల్యే అనగాని


అనగాని సత్య ప్రసాద్

రేపల్లె, జనవరి 27 : ఓటర్ల జాబితాలో బీహార్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల ఓట్లు తొలగించాలని లేఖ రాసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలో స్మృతి నర్సింగ్ హోమ్ కళాశాలలో చదువుతున్న బీహార్‌కు చెందిన విద్యార్థుల ఓట్లను వెంటనే తొలగించాలని అధికారులకు లేఖ రాసినా పట్టించుకోకపోవటం చూస్తే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమౌతుందన్నారు. సోమవారం ఓటర్ల తుది జాబితా ఎన్నికల సంఘం విడుదల చేయటంతో గుళ్ళపల్లిలోని బూత్ నెం.231లో పరిశీలించగా బీహార్‌కు చెందిన 59 మంది విద్యార్థులు ఎలాంటి ఆధారాలు లేకపోయినా తప్పుడు డోర్ నెంబర్లతో ఓట్లను చేర్చడం అధికార పార్టీ ఆగడాలకు నిదర్శనమన్నారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు కళాశాలలో తప్పు జరుగుతుందని లేఖ ద్వారా అధికారులకు తెల్పినా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఆయన తప్పు పట్టారు. తక్షణమే ఉన్నతాధికారులు దృష్టిసారించి ఓటర్ల జాబితా నుంచి దొంగ ఓట్లను తొలగించి ఆయా అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిషయాన్ని ఎన్నికల అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

రేపు పసుపు యార్డులో రైతుల సదస్సు

భట్టిప్రోలు, జనవరి 27 : శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యార్లగడ్డ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పసుపు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ మండలంలోని లంక గ్రామాల్లోని రైతు సంఘం ఆధ్వర్యంలో దుగ్గిరాల యార్డులో నిర్వహించతలపెట్టిన సదస్సు గోడ పత్రికలను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో రైతులు నిల్వ చేసుకున్న 1.15 లక్షల పసుపు బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయన్నారు. సుమారుగా రూ.80 కోట్లు మేర రైతులు నష్టపోయారన్నారు. సదస్సుకు వచ్చే రైతాంగం తమ పంటకు సంబంధించి బాండ్ పేపర్లు, జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య రైతు సంఘం కొల్లి రంగారెడ్డి, పి. జమలయ్య, గొట్టుముక్కల బాలాజీ, రైతులు కొసరాజు సతీష్, కొమ్మినేని శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.


రైతు సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు సంఘాల నాయకులు

వైభవంగా రామకోటి ఉత్సవాలు

భట్టిప్రోలు, జనవరి 27 : అద్దేపల్లి రామకోటి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అద్దేపల్లి రామనామ క్షేత్రం ప్రాంగణం రామనామస్మరణతో మారుమోగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాధన మండలి బ్రహ్మవిద్యాశ్రమం ఆధ్వర్యంలో శ్రీ మద్భవద్గీత పారాయణం చేశారు. పట్టాభిరామస్వామికి నగరోత్సవం, శ్రీ వెంకట సత్యసాయి భజన మండలి తాతావారిపాలెం, శ్రీబాలా త్రిపుర సుందరీ మహిళా సమాజం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి చరిత్రలోని విశేషాంశాలు, గేయాలు ఆలపించారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వేద బ్రాహ్మణులు శాస్త్రయుక్తంగా జరిపించారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఉత్సవాలను శ్రీరామనామ స్మరణ ఆధ్యాత్మిక సంఘం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు పర్యవేక్షణ గావిస్తున్నారు.

ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

రేపల్లె, జనవరి 27 : ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తుందని, ఏపీ టైటలింగ్ యాక్ట్ ద్వారా రైతులకు ఘోర నష్టం జరుగుతుందని రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన వెంకటగోపాలరావు అన్నారు. ఏపీ టైటలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు చేస్తున్న నిరవధిక సమ్మె 25వ రోజుకు చేరింది. ఈ దీక్షకు డాక్యుమెంట్ రైటర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ టైటలింగ్ యాక్ట్ 27/22చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు, పుప్పాల ఐజ్, ఆరేపాక కొండలరావు, వేజళ్ళ కృష్ణమోహన్, కేసన జగదీష్, ఆళ్ళ సూరిబాబు, దారం సాంబశివరావు పాల్గొన్నారు.



సమ్మెలో మాట్లాడుతున్న రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన వెంకటగోపాలరావు

30న నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా

రేపల్లె, జనవరి 27 : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధి కార్యాలయం, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 30న ఉదయం స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.తమ్మాజీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సుమారు 20 కంపెనీలు హాజరవుతున్నాయని, 950కి పైగా ఉద్యోగ అవకాశాలు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.9వేల నుంచి రూ.10వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 10వతరగతి, ఇంటర్, ఐటిఐ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, డిప్లమా, ఫార్మసీ, ఎంఎస్‌సీ, ఎంబీఏ, చదువుకున్న విద్యార్థులు 18 నుంచి 35సంవత్సరాల లోపు గల నిరుద్యోగ యువతీ, యువకులకు దోహదపడుతుందని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు బయోడేటా ఎడ్యుకేషన్ సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్, పాస్‌పోర్టు ఫొటోతో హాజరవ్వాలని సూచించారు.


సేవా కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ ముందంజ

రేపల్లె, జనవరి 27 : గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కృషి అభినందనీయమని రేపల్లె క్రిస్టియన్ కాలేజి ప్రిన్సిపల్ జాషువారెబ్బా అన్నారు. మండలంలోని బేతపూడి, మోర్లవారిపాలెంలో శనివారం రహదారులను శుభ్రం చేయటంతోపాటు చుట్టుపక్కల ముళ్ళ చెట్లను తొలగించారు. ఆయన మాట్లాడుతూ ఏడు రోజుల పాటు పలు గ్రామాల్లో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు నాయకుడు బసవయ్య మృతి


బసవయ్య (ఫైల్)

కర్లపాలెం, జనవరి 27 : మండలంలోని దమ్మనవారిపాలేనికి చెందిన నియోజకవర్గ రైతునాయకుడు, బండ్లమ్మ ఎత్తిపోతల పథకం మాజీ అధ్యక్షుడు అణిశెట్టి బసవయ్య శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. బసవయ్య మృతి బాపట్ల ప్రాంత రైతాంగానికి తీరనిలోటు అని ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ మెండు మహేంద్రభాస్కరరావు అన్నారు. దమ్మనవారిపాలెంలోని బసవయ్య గృహంలో ఆయన మృతదేహాన్ని మహేంద్రభాస్కరరావు, మాజీ ఎంపీపీ తాతా లీలా వరప్రసాదరావు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రామంలోని పెద్దలు, పలువురు నాయకులు బసవయ్య మృతికి విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



ఒకే వ్యక్తి పేరుతో కొటికలపూడి, కలవకూరులలో కొత్తగా చేర్పులలో చేరిన ఓటు

ఓటర్ల జాబితాలో చిత్రాలు

ముగ్గురి ఓట్లు తొలగించారు.. ఓ వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు

అద్దంకి, జనవరి27: అద్దంకి మండలంలో ఓటర్ల జాబితాలో చిత్రాలు అధికార పార్టీకి అనుకూలంగా జరిగాయన్న విమర్శలు వస్తున్నాయి. కొటికలపూడికి చెందిన (ఆర్యవైశ్య సామాజిక వర్గం) ముప్పల ప్రసన్నాంజనేయులు కుటుంబసభ్యులు బతుకుదెరువు కోసం అద్దంకిలో ఉంటున్నారు. తల్లి లక్ష్మీకాంతమ్మ పింఛన్, రేషన్ కార్డులు కొటికలపూడిలోనే ఉన్నాయి. ప్రతి నెలా అక్కడే తీసుకుంటున్నారు. ముం పు గ్రామం కావటంతో పునరావాసకాలనీలో ఇల్లు కట్టుకునే స్థోమత లేక అద్దంకిలో దుకాణంలో పని చేస్తున్నాడు. సొంత ఇల్లు లేదని ఆ కుటుంబంలోని ముగ్గురు ఓట్లు తొలగించారు. అయితే అదే గ్రామంలో కలసూర్య రాజా వీర అనే వ్యక్తికి మాత్రం కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోగా కొటికలపూడితోపాటు కలవకూరులలో ఓటు హక్కు కల్పించారు. ఈ విషయమై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ పూనాటి విక్రమ్ తెలిపారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఓట్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.


పర్చూరులో చిరంజీవి చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న కాపునేతలు

మెగాస్టార్ చిత్రపటానికి పాలభిషేకం

- కాపునేతల ఆధ్వర్యంలో వేడుకలు

పర్చూరు, జనవరి 27: చలన చిత్ర రంగంలో తనదైన శైలిలో నటన ప్రదర్శించి ప్రజల గుండెల్లో మెగాస్టార్‌గా చెరగని ముద్ర వేసుకున్న నటుడు చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించటంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సినీ జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగడానికి ఆయన స్వయం కృషినే కారణమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్చూరులో శనివారం కాపునేతల ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అభిమానం చాటుకున్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాపునేతలు కోటా హరిప్రసాద్, కఠారి సురేంద్రబాబు, ఆలా అనిల్ కుమార్, కోటా శ్రీనివాసరావు, ఆకుల మధుబాబు, ఒగ్గిశెట్టి నరసింహారావు, తులసి శ్రీనివాసరావు, కారంపూడి తేజ, దీర్ఘాల రమేష్ నాయుడు, రంగిశెట్టి రవికుమార్, మంగళగిరి కోటేశ్వరరావు, ముత్యాల రాజేష్, కంచేటి శ్రీహరి, మాధవ మాస్టర్, తోట మణి, నటరాజ్ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, కాసా అశోక్‌కుమార్, తులసి భువనేశ్వరరావు, కాయల అజయ్, కోటయ్య, పాలేటి నాగరాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం


బహుమతులు అందజేస్తున్న గ్రామీణ వైద్యులు సుబ్బారావు

చినగంజాం, జనవరి 27 : క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గ్రామీణ వైద్యులు కట్టిబోయిన సుబ్బారావు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా చినగంజాం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న షటిల్ టోర్నమెంట్ శుక్రవారం రాత్రి ముగిసాయి. చినగంజాం బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వలివేటి వెంకట రామానుజం అధ్యక్షతన జరిగిన సభలో షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు.మొదటి బహుమతిని చినగంజాంకు చెందిన అనిల్ అండ్ రాజేష్, రెండవ బహుమతిని ఒంగోలుకు చెందిన భరత్ అండ్ సందీప్, మూడవ బహుమతిని చీరాలకు చెందిన రత్న అండ్ జితేంద్ర, నాలుగవ బహుమతిని చినగంజాంకు చెందిన మున్నా అండ్ రాహుల్, ఐదవ బహుమతిని చినగంజాంకు చెందిన మౌలాలి అండ్ రహీం, ఆరవ బహుమతిని వేటపాలెంకు చెందిన భాను అండ్ సూర్యలకు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీడీ డాక్టర్ కేవీ.శేషగిరిరావు, నిర్వహణ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవికుమార్‌ను కలిసిన దామా


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైసీపీ నేత దామా హనుమంతరావు

అద్దంకి, జనవరి27:అద్దంకి పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసీపీ నేత దామా హనుమంతరావు శనివారం చిలకలూరిపేటలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిశారు. టీడీపీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన్ను రవికుమార్ కోరారు.

ఆహ్లాదం .. ఆరోగ్యం .. ఆనందం .. సేవ

- సేవలో వాకర్స్ అసోసియేషన్ ముందంజ

చీరాల, జనవరి 27 : వారంతా వయస్సులో పెద్దవారు. అందులో ఎక్కువ మంది ఆరు పదులు పైబడినవారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండేందుకు నడక, వ్యాయామాన్ని చేస్తూ ప్రతి రోజు ఉదయం వేళల్లో ఆనందంగా గడపటం వారి దినచర్యలో ఒకటి. తమతో పాటు ఇతరులను కూడా ఆనందంగా ఉంచాలనే ఆలోచనతో వారు కొన్ని సేవా కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. వీరు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారటంలో అతిశయోక్తి లేదు. వారే చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్, క్రీడాకారులతో రద్దీగా ఉంటుంది. స్కూలు సమయాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వాకర్స్, క్రీడాకారులు ఉంటారు. అందులో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎక్కువగా ఉంటారు. వాకర్స్ అసోసియేషన్‌లో మొత్తం 144 మంది సభ్యులు ఉన్నారు. వారంతా ఏడాదికి రూ.1000 రుసుము చెల్లించి అసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతుంటారు. కొత్తగా చేరేవారు కూడా ప్రతి ఏడాది రూ.1000 రుసుము చెల్లించాలి. ఆ డబ్బుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తుండటం విశేషం. ప్రతి ఏడాది తాము సమీకరించుకున్న సొమ్ముతో పేదలకు, పేదరికంలో ఉంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు చేయూత ను అందిస్తుంటారు. ఈ క్రమంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్‌ను దత్తతకు తీసుకుని వాటిని రోజూ పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలకు అయ్యే ఖర్చును కూడా ఈ సొమ్ము నుంచే ఖర్చు చేస్తుంటారు. ఇదిలా ఉంటే వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఒక మంచి సంప్రదాయాన్ని ఎంచుకున్నారు. అసోసియేషన్ సభ్యుల పుట్టిన రోజులు, పెళ్లి రోజులు వారి, వారికి సంబంధించి ఇతరత్రా ముఖ్యమైన రోజుల్లో వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు తదితరాలు పంపిణీ చేస్తుంటారు. ఇక ప్రతి పండుగకు ఆ పండుగ విశిష్టతను తెలిపే విధంగా సనాతన సంప్రదాయం ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేస్తుంటారు. ఈ క్రమంలో వారు చేపడుతున్న కార్యక్రమాలతో వారు మానసికంగా సంతృప్తి చెందుతుంటే, వారిని చూచి ఆ క్రీడా ప్రాంగణంకు వాకింగ్‌కు, ఇతర క్రీడలలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు స్ఫూర్తిదాయంగా ఉంటుందని చెప్తున్నారు.


వ్యాయామంలో భాగంగా చప్పట్లు, నవ్వులు

పరస్పర సహకారమే .. మా ఆరోగ్యం, ఆనందానికి మూలం



– పోలుదాసు రామకృష్ణ, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, చీరాల

మా అసోసియేషన్‌లో ఉన్న వారిలో ఎక్కువ మంది వయస్సులో పెద్ద వాళ్లమే. నడక ఆరోగ్యప్రదాయని అని నమ్ముతాం. అది వాస్తవం కూడా. నడకతో పాటు చిన్న,చిన్న వ్యాయామాలు చేస్తుంటాం. అసోసియేషన్ సభ్యులు ప్రతి ఏడాది రూ.1000 రుసుము చెల్లించే విధంగా నిబంధన పెట్టుకున్నాం. ఆ సొమ్ముతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మా మధ్య ఉన్న పరస్పర సహకారం సేవకు మూలం. నడక, చెప్పుకునే మాటలు, పరస్పరం పంచుకునే భావోద్వేగాలు మా ఆనందానికి మూలం. అలానే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన రోజులలో స్వచ్ఛందంగా దాతృత్వంతో ముందుకు రావటం మా సభ్యుల ఔదార్యంగా చెప్పొచ్చు.


బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీ ఖాళీ

- జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారు.
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ. జనవరి 27 : ప్రజలలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొత్త ఎత్తుగడతో నేను సిద్ధం అని సభలు పెటడం హాస్యాస్పదంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నేతలతో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాలలో నేతలు వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి వైసీపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. అలానే టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలానే ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడిపోవటం తథ్యం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేసి వైసీపీ నేతలు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను కాజేశారని ఆయన ఆరోపించారు. అబద్ధపు హామీలను ఇష్టానుసారంగా ఇచ్చి ప్రజలను మోసం చేసిందే కాకుండా ఇప్పుడు మాట తప్పటం జగన్ నైజానికి నిదర్శనం అన్నారు. ప్రజలను మరోమారు మోసగించేందుకు నేను సిద్ధం అనే కొత్త పేరుతో జగన్ వస్తున్నారని, ప్రజలు కూడా జగన్‌ను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజలలో రోజు రోజుకు టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని, టీడీపీ నేతలు వీటిని నమ్మ వద్దని, రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నేతలు ఏల్చూరి శ్రీనివాసరావు, కొమ్మినేని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్‌కోసం కలిసి పోరాడదాం

రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేనలు కలిసి పోరాడదామని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో బల్లికురవ మండలం జనసేన పార్టీ నేతలు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీల సారథ్యంలో రూపొందించిన 11 అంశాల మేనిఫెస్టోను, ప్రజలలోకి తీసుకెళ్లామన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే వైసీపీ అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదాస్పద అంశాలపై పూర్తి స్థాయి విచారణ తరువాత పార్టీల అధినాయకత్వం సూచనల మేరకు మాత్రమే స్పందించాలని దిశానిర్దేశం చేశారు. ఎన్ని కుట్రలు పన్నినా కలసికట్టుగా ఎదుర్కోవాలని, ఇరు పార్టీల నేతలు ఓటరు జాబితాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూలి బాలకృష్ణ, మురగొండి పూర్ణ, కొండ, ఏలూరి రాజు, గణప మురళి, వల్లెంశెట్టి శ్రీను, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శ

బల్లికురవ. జనవరి 27 : మండలంలోని పలు గ్రామాలలో టీడీపీ కార్యకర్తల కుటుంబాలను శనివారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. బల్లికురవ గ్రామానికి చెందిన మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలానే వైదన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేడా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. కొమ్మినేనివారిపాలెం గ్రామంలో వెల్లలచెరువు వెంకటేశ్వర్లు అనారోగ్యం బారిన పడగా అయనను పరామర్శించారు. అదే గ్రామంలో కొమ్మినేని వీరయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, కీర్తిపాటి మస్తాన్ అనే కార్యకర్త ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలానే నక్కబొక్కలపాడులో బొల్లా సుందరరావు అనే టీడీపీ కార్యకర్త ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో రవికుమార్ వెంట పలు గ్రామాల టీడీపీ నేతలు ఉన్నారు.


బల్లికురవలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

చక్కగా చదువుకుని ... ఉన్నతంగా ఎదగాలి

- ఎమ్మెల్యే బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్

చీరాల, జనవరి 27 : విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదిగి దేశప్రగతిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక సెయింట్‌ఆన్స్ స్కూల్లో గణతంత్ర వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నివాల్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ముందుగా అతిథులు, స్కూల్ నిర్వాహకులు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రామారావు, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, కోలా శివ, స్కూల్ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బలరాం, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

చీరాల, జనవరి 27 : మండల పరిధిలోని గవినివారిపాలెంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని అన్నారు. గ్రామంలో యువతకు సంబంధించి అటు విద్యా పరంగా, ఇటు క్రీడల పరంగా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ముందుగా వెంకటేష్ వాకర్ సాయంతో నడుస్తూనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అంతకు ముందు స్థానిక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, సాంబయ్య, కోటి, ప్రసాద్, రామకృష్ణ, కీర్తి వెంకట్రావు, దబ్బకూటి సుబ్బయ్య, చీదరబోయిన శ్రీను, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సీడీ ఆవిష్కరణ

అద్దంకి, జనవరి27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సీడీని శనివారం ఒంగోలులో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆవిష్కరించారు. పంగులూరు మండలం కశ్యాపురంకు చెందిన సినీ నిర్మాత, రియల్ ఎస్టేట్ వ్యాపారి ధూళిపాళ్ళ కల్యాణచక్రవర్తి ఈ సీడీని రూపొందించారు. ఒంగోలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అద్దంకి నుంచి ఆయన తన అనుచరులతో వెళ్ళి షర్మిలను కలిశారు.


పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సినీ నిర్మాత ధూళిపాళ్ళ కల్యాణచక్రవర్తి

30 వతేదీన గన్నవరం రానున్న భువనేశ్వరి

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 27: మండలంలోని గన్నవరం గ్రామంలో ఈ నెల 30వతేదీ మంగళవారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఓ కుటుంబాన్ని పరామర్శించనున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నన్నపనేని రంగయ్య చౌదరి శనివారం ఓ పకటనలోతెలిపారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులను నమోదు చేసి జైలుకు పంపిన సమయంలో గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన టెక్కెం నాగేశ్వరరావు అనే పార్టీ అభిమాని తీవ్ర మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందారు. దాంతో ఆయన కుటుంబసభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు.


ఏపీసీపీఎస్‌ఏ స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్

సీపీఎస్‌ను రద్దు చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలి

అద్దంకిటౌన్, జనవరి 27: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీసీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏపీసీపీఎస్ఏ స్టిక్కర్స్‌ను ఆ యన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామా నాగేశ్వరరావు, మల్లికార్జున, ప్రసాద్, నజీర్, కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

1న ఏపీఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణ

అద్దంకిటౌన్, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో విద్యుత్‌పంపిణీ, ధరలపై ఫిబ్రవరి 1వ తేదీన అద్దంకిలోని శింగరకొండ రోడ్డు విద్యుత్ భవనంలో విశాఖపట్నం నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుందని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అద్దంకి డివిజన్ పరిధిలోని ప్రజలు, వినియోగదారులు ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలపొచ్చని మస్తాన్‌రావు కోరారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 20వేల ఆర్థిక సాయం


రూ.20వేలు అందిస్తున్న మోహనరావు

ఇంకొల్లు, జనవరి 27: దుద్దుకూరు గ్రామానికి చెం దిన ప్రవాసాంధ్ర వైద్యు లు డాక్టర్ చిగురుపాటి రవీంద్రబాబు, డాక్టర్ శిరీష అదే గ్రామంలోని ఈసీఐ చర్చి ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు రూ.20 వేలు ఆర్థిక సహా యం అందజేశారు. విదేశాలలో ఉన్న వీరు అందజేసిన సహాయాన్ని వారి కుటుంబసభ్యులు చిగురుపాటి మోహనరావు శనివారం కొమ్మూరి అంజియ్య, ఉసురుపాటి హనుమయ్యలకు అందించారు. ఆర్థిక సహాయం అందించిన దాతలను గ్రామస్థులు అభినందించారు.

విద్యార్థినికి విశ్రాంత ఎంఈవో నగదు బహూకరణ

మార్టూరు, జనవరి 27: మండలంలోని ఇసుకదర్శి జడ్పీ హైస్కూల్లో గత ఏడాది 10 వతరగతి పరీక్షలలో ఆయేషా అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించింది. దీంతో విశ్రాంత ఎంఈవో ఎం. పిచ్చయ్య శర్మ ఆ విద్యార్థినికి రూ.5 వేలు బహుమతిని అంద జేశారు. ఆయన ఈ మొత్తాన్ని శనివారం స్కూల్లో విద్యార్థిని తండ్రి కి అందించారు.

స్వచ్ఛందంగానే భూములను అప్పగించా

- అవ్వారు ముసలయ్య

చీరాలటౌన్, జనవరి 27 : చీరాల భావనారుషి దేవస్థానానికి సంబంధించిన భూములను స్వచ్ఛందంగానే ఎండోమెంట్ శాఖకు అప్పగించానని వైసీపీ చీరాల నేత, బీసీ కమిషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య శనివారం తెలిపారు. అయితే కొంతమంది కక్షపూరితంగానే దుష్ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 44 ఏళ్లుగా వాటిని ఎటువంటి ఆక్రమణలు జరగనీయకుండా రక్షించి నేడు అప్పగించానని తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం


విద్యార్థి కుటుంబసభ్యులకు సాయం అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

అద్దంకిటౌన్, జనవరి 27: అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి అద్దంకిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల తరఫున ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ క్యాన్సర్ వ్యాధితో వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముత్తకూరి సత్యానారాయణ ప్రసాద్‌కి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, ఇంటర్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిసి రూ.22 వేల ఆర్థికసాయాన్ని విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే గతంలో ఈ కళాశాలలో చదివి ప్రస్తుతం మెడిసన్ చదువుతున్న జాగర్లమూడివారిపాలెంకు చెందిన తెలగతోటి గోపినాథ్ ఫీజుల కోసం రూ.23వేలు అందించామని శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయం అన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో సేవా పురస్కారాలు


డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

పర్చూరు, జనవరి 27: వివిధ వృత్తుల్లో నిబద్ధతతో ప్రజలకు విశేష సేవలందించే పలువురికి రోటరీ సేవా పురస్కార్‌లో భాగంగా రోటరీ క్లబ్‌ఆఫ్ పర్చూ రు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సేవా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన ఈవో, హాదీరాంజీ మఠం తిరుమల ఈవోగా విధులు నిర్వహిస్తున్న పర్చూరు గ్రామానికి చెందిన డిప్యూటీ కలెక్టర్ కఠారి రమేష్ నాయుడుతోపాటు వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురిని దుశ్శాలువాతో సత్కరించి అవార్డులను అందజేశారు. ముఖ్య అతిథులుగా రోటరీ మాజీ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్, లంకా రఘురామిరెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, రావి సత్యనారాయణ, కొల్లా నరేంద్రకుమార్, కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రశేఖర్ రావు, దండా శ్రీనివాసరావు, ఎం.రామ్మోహన్‌రావు, తోకట కృష్ణమోహన్, రాజగోపాల్‌రెడ్డి, కాసా అశోక్ తదితరులు పాల్గొన్నారు.


అక్రమ మద్యం సీసాలను రోడ్డు రోలర్‌తో తొక్కిస్తున్న పోలీసులు

1,645 మద్యం సీసాలు ధ్వంసం

సంతమాగులూరు, జనవరి 27: మండలంలోని పలు గ్రామాలలో అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన 1,645 మద్యం బాటిళ్లను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు. సంతమాగులూరు మండలంలో 2017 వ సంవత్సరం నుంచి 13 కేసులలో 1,645 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయా మద్యం సీసాలను శనివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు సమక్షంలో రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విద్యాసాగర్

గ్రామ సంఘాలతో జలజీవన్ పనులు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విద్యాసాగర్

పర్చూరు, జనవరి 27: గ్రామ సంఘాల ద్వారా జలజీవన్ పనులకు కార్యాచరణకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సీహెచ్ విద్యాసాగర్ అన్నారు. పర్చూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గ పరిధిలోని 13 మండలాల అధికారులతో జలజీవన్ పనులపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ సంఘాల ద్వారా 970 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2లక్షల కుళాయిలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమశాఖ పరిధిలోని ఉన్న 27 నీటి నిర్వహణ పథకాలకు సంబంధించి చేపట్టిన పనులకు రూ.4కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలో బిల్లులను చెల్లించే విధంగా నివేదిక అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈలు రమేష్, వేణుగోపాల్, జేఈలు, సిబ్బంది పాల్గొన్నారు.